అడల్ట్స్ ఓన్లీ కథ

# చిదంబర రహస్యం

"డాక్టరు దగ్గర రోగం..మా దగ్గర నిజం దాచకూడదు. చెప్పండి!" అన్నాడు చిదంబరం.

చిదంబరం ఒక ప్రయివేట్ డిటెక్టివ్.

ధర్మతేజ ఇంకా తటపటాయిస్తుంటే స్టేట్ ఎక్స్‌ప్రెస్ టిన్ అతని ముందుకు నెట్టాడు తనొకటి తీసుకుని వెలిగించుకుని.

"నో థేంక్స్.. అలవాటు లేదు" అంటూ చెప్పటం మొదలుపెట్టాడు ధర్మతేజ.

చెబుతున్నంతసేపూ అతని మొహం కందగడ్డలాగయిపోయింది. అంతా చెప్పి ఆఖర్లో అన్నాడు. "ఇలా చెప్పటం నిజంగా చాలా బాధగా వుంది. అంతగా ప్రేమిస్తున్నానామెని. అందుకే ఇది నిజమా..కాదా అని తేల్చుకోవాలి"

"ఒకవేళ నిజమని తేలితే?"

"చంపేస్తాను. ముందు తనని. తరువాత నేను ఛస్తాను" అని. గభాలున అని తమాయించుకొని "మీ ఫీజు చెప్పండి!" అన్నాడు.

"ఫీఫ్టీ పర్సంటు ఇప్పుడివ్వండి. బేలెన్స్ ట్వంటీ థౌజండ్ కేసు ఫైనలయిన తరువాత..."

సంతకం చేసిన చెక్ అందిస్తూ "మళ్ళీ ఎప్పుడు రమ్మంటారు?" అనడిగాడు ధర్మతేజ లేచి నిలబడుతూ.

"డే ఆఫ్టర్ టుమారో.. ఈవెనింగ్..ఎగ్జాట్లీ బై సిక్స్ వో క్లాక్‌కి మా ఇంట్లో కలుసుకుందాం..బట్ బిఫోర్ దట్..నేనొకసారి మీ మిసెస్‌తో మాట్లాడాలి. ఈరోజు సాయంత్రం ఏడింటికి మీ ఇంటికొకసారి రావాల్సుంటుంది" అని తనూ లేచాడు చిదంబరం.

"యూ వార్ వెల్‌కమ్. బట్..నా వైఫ్‌కి వేమీ తెలియకూడదు" అంటూ తన విజిటింగ్ కార్డిచ్చి వెళ్ళిపోయాడు ధర్మతేజ. హైదరాబాద్ అమీర్‌పేటలో ధర్మతేజ 'ఫ్లై డాడీ' అనే ఎయిర్‌లైన్స్ ట్రావెల్ ఏజెన్సీని సొంతంగా నడుపుతున్నాడు. చాలా బిజీ అండ్ సక్సెస్‌ఫుల్ బిజినెస్ మేన్. భార్య శకుంతలని అమితంగా ప్రేమిస్తున్నాడు. వాళ్ళకు మూడేళ్ళ పాప కూడా. పొసెసివ్‌నెస్ లిమిట్స్ దాటితే అనుమానాలకి దారితీస్తుందన్నది ఫ్రాయిడ్ థీరీ..ఫిల్మ్ కోర్సులో ట్రయినింగ్‌కి హైదరాబాద్ వచ్చిన బాబాయి కొడుకు భరత్ వైపు భార్య ఎట్రాక్ట్ అయిందని ఎందుకో ధర్మతేజకు డౌట్ మొదలయింది. తన బెడ్‌రూంలో దిండుక్రింద అతని అండర్‌వేర్ కనిపించినప్పటి నుంచీ ఈ మధన మరీ అధికమయింది. బైటపడి అడగా లేదు. కడుపులో దాచుకోనూ లేదు. అనుమానమంటూ మొదలయిన తరువాత ఆపైన జరిగే సంఘటనలన్నీ దాన్ని బలపరిచేవిగానే వుంటాయి. ఇలాంటి సమయాల్లోన్నే మనకి మంచి డిటెక్టివ్ సాయం అవసరం అని మిత్రుడు శశిధర్ ధర్మతేజను చిదంబరం దగ్గరికి పంపించాడు.

ఈ విషయాలన్నీ చిదంబరం డిక్టేట్ చేస్తుండగా షార్ట్‌హ్యేండ్ రాసుకొంటున్న అతని పర్సనల్ సెక్రటరీ మిస్ రోజా మధ్యలో కల్పించుకుని అడిగింది. "బాస్ మీరీ మిస్టరీ ఎలా ఛేదించబోతున్నారు?"

"ఏముంది..మామూలే..మన ఫ్రాంక్ మిషన్‌తో" అన్నాడు చిదంబరం చిర్నవ్వుతో.

"మీరీ మిషన్ మీద మరీ ఎక్కువ డిపెండవుతున్నారేమోనని నాకు డౌట్‌గా వుంది బాస్! ప్రయోగం వికటిస్తే మొదటికే ప్రమాదం కదా!"

"నీ డౌట్ ఇప్పుడే క్లియర్ చేస్తా మిస్ రోజా!" అంటూ ఓ కళ్ళజోడు లాంటి పరికరాన్ని బలవంతంగా ఆమె ముఖానికి తగిలించి హిప్నాటిజంలో లాగా ఒక నిముషం సజషన్స్ ఇచ్చుకుంటూ పోయాడు.

అప్పటికే ఆమె కళ్ళు రెండూ మూతలు పడిపోయాయి.

ఆ స్థితిలో ఎదుటిమనిషి అడిగే ఎలాంటి ప్రశ్నకైనా తెలిసినంత వరకూ నిజాలే చెప్పే స్టేజ్‌లో వుందామె.

చిదంబరం రెండు మూడు ప్రశ్నలు వేసి జోడు తీసేసాడు.


మళ్ళీ యధాస్థితిలోకొచ్చిన రోజా మగతలో తానన్న మాటలు టేపురికార్డరులో విని సిగ్గుపడింది.

"డోంట్ వర్రీ ఈ టేప్‌నిప్పుడే ఎరేజ్ చేయి..ఈ స్పెక్ట్స్ పవర్ నీకు చూపిద్దామనే ఇదంతా చేసాను. నౌ యూ ఆర్ కన్‌విన్స్‌డ్?" అనడిగాడు చిదంబరం.

ఆరోజు సాయంత్రం అనుకొన్నట్లుగానే చిదంబరం ధర్మతేజ ఇంటికెళ్ళి శకుంతలను కలిసి వచ్చాడు.

శకుంతలకు మూడు పదుల వయసుంటుంది. మనిషిని చూస్తే ఎలాంటి వారికైనా గౌరవించబుద్ధేస్తుంది. వేషం, భాషా, మర్యాదా, మన్ననా అన్నీ ఎంతో సోఫిస్టికేటెడ్‌గా వుండి ధర్మతేజలాంటి అల్ట్రామోడ్రన్ మేన్‌కి తగిన జోడీ అనిపిస్తుంది. ఆమె ఇలాంటి పని చేస్తుందంటే మొదట్లో చిదంబరానికీ నమ్మబుద్ధి కాలేదు.

రెండోరోజు సాయంత్రం ఆదివారం..చిదంబరం ఇంటికి ధర్మతేజ దంపతులు, భర




కర్లపాలెం హనుమంతరావు

త్‌తో సహా వచ్చారు. మిస్ రోజా అక్కడే వుంది. చిదంబరానికింకా పెళ్ళి కాలేదు.

పార్టీ మధ్యలో చిదంబరం ధర్మతేజను పక్కకు తీసుకువెళ్ళాడు. ఫ్రాంక్ మిషన్ పని చేసే విధానాన్ని వివరిస్తుంటే ధర్మతేజ నమ్మలేదు.

"మీ నమ్మకం కోసం మీమీదే ప్రయోగించి చూపిస్తాను. ఆర్ యూ రెడీ?" అనడిగాడు చిదంబరం.

ధర్మతేజ తలూపాడు.

అయిదు నిముషాల తరువాత ఈ లోకంలోకొచ్చిన ధర్మతేజతో చిలిపిగా నవ్వుతూ అన్నాడు చిదంబరం. "మీరూ ఏం తక్కువ తినలేదు. ఒకప్పుడు నా పి.ఎస్.రోజాతో కథ బాగానే రక్తి కట్టించారూ!"

ఖంగుతిన్న ధర్మతేజ ఒక్క నిముషం నిశ్శబ్దంగా వుండి అన్నాడు. "దెన్ ఐ వాజ్ ఇన్ ఏన్ ఎడోలసెంట్ ఏజ్..నౌ ఐయామ్ మ్యారీడ్..శకూ ఈజ్ మ్యారీడ్...మూడేళ్ళ పాపవుంది"

ఎమోషనలవుతున్న ఆ మనిషి భుజం తట్టి కంట్రోల్ చేయటానికి ప్రయత్నిస్తూ అన్నాడు చిదంబరం. "ఓకే..ఓకే సార్! ఇదంతా మీకు ఈ మిషన్ మీద నమ్మకం కలిగించటానికి చేసిందే..నథింగ్ మోర్ దేన్ దట్..మీకీ కళ్ళజోడు మీద నమ్మకం కలిగింది కదా ఇప్పుడు?"

తలాడించాడు ధర్మతేజ.

"దీన్నే ఇప్పుడు ట్రిక్‌గా భరత్‌మీద ప్రయోగించబోతున్నాను. అప్పుడు అతని నోటి ద్వారా వచ్చే మాటలే నా రిపోర్టు. ఇది చెప్పటానికే మిమ్మల్ని పక్కకు తీసుకురావాల్సి వచ్చింది. పదండి. వాళ్ళు మనకోసం వెయిట్ చేస్తుంటారు" అంటూ ధర్మ తేజతో సహా క్రిందికి వచ్చాడు చిదంబరం.

శకుంతలని, పాపనీ ఇల్లు చూపించే నెపంతో లోపలికి తీసుకెళ్ళిపోయింది రోజా. భరత్ ఒక్కడే కూర్చుని టీవీ చూస్తున్నాడు. అప్పుడే లోపలికొస్తున్న చిదంబరాన్నీ, ధర్మతేజనీ చూసి కళ్ళజోడు టేబుల్ మీద పెట్టి బాత్‌రూమ్‌లోకెళ్ళాడు. భరత్ తిరిగొచ్చేలోగా నేక్‌గా జోడు మార్చేసాడు చిదంబరం. మాయకళ్ళజోడు పెట్టుకున్న భరత్ విచిత్రంగా చిదంరంబరం సజెషన్స్‌కి అనుకూలంగా బిహేవ్ చెయ్యటం మొదలు పెట్టాడు. అతని మనసును పూర్తిగా తన అధీనంలోకి తెచ్చుకున్నానన్న నమ్మకం కలిగిన తరువాత అసలు విషయం అడిగాడు చిదంబరం.

"శకుంతల నా సిస్టర్ వయసుది. మా బ్రదర్ ఇంట్లో లేని సమయంలో మే మిద్దరం మాట్లాడుకొనేది నైన్‌టీ పర్సెంట్ ఇంగ్లీషు లిటరేచర్..సినిమాలను గురించే" అన్నాడు భరత్ మగతలో వున్న వాడిలా మాట్లాడుతూ.

"మరీ మా బెడ్‌రూంలోకి నీ అండర్‌వేర్ ఎలా వచ్చిందిరా భరత్?" అనడిగాడు ధర్మతేజ ఆత్రుత పట్టలేక.

"ఆరోజు... మీ గదిలో కూర్చుని మాట్లాడుకుంటూ వుండగా బొద్దింక ఒకటి హఠాత్తుగా నా పాంటు లోపలికి దూరింది. పాంటు విప్పాల్సి వచ్చింది. విప్పుతూ వుండగా నువ్వు తలుపు తట్టావు. ఆ కంగారులో విప్పిన అండర్‌వేర్‌ని కూడా అక్కడేవున్న దిండు కింద దాచి తప్పించుకున్నానన్నా! అంతకుమించి ఏమీ లేదు" అన్నాడు భరత్.

అప్పటికి ధర్మతేజ అనుమానం తీరింది.

శకుంతల, రోజా, పాప తిరిగి వచ్చేసరికి పరిస్థితి యధాపూర్వకంగా అయ్యే విధంగా మేనేజ్ చేశాడు చిదంబరం.

అందరూ నవ్వుతూ పార్టీ పూర్తి చేసుకొని బైలుదేరే వేళకి పదకొండు గంటలు దాటింది.

ఆ మర్నాడు శకుంతల చిదంబరం ఆఫీసుకొచ్చి ఆయన చేతులు పట్టుకుంది. "నా కాపురాన్ని నిలబెట్టారు. మీ ఋణం జన్మజన్మలకీ తీర్చుకోలేను" అంటూ.

"మీ కాపురాన్ని నిలబెట్టింది నేను కాదు మీ పాప. బంగారబ్బొమ్మలాగా వున్న ఆ పాపకు అమ్మా నాన్నా లేకుండా చేయటం ధర్మం కాదనిపించింది. దయచేసి మీరు మీ పాప కోసమన్నా కట్టుకున్న భర్తనే నమ్ముకోమని నా సలహా మేడమ్. మోరోవర్ యువర్ హజ్‌బండ్ లవ్స్ యూ మోర్‌దేన్ హిమ్ సెల్ఫ్" అన్నాడు చిదంబరం సీరియస్‌గా.

శకుంతల మరోసారి నమస్కారం చేసి తలొంచుకుని వెళ్ళిపోయింది.

మర్నాడు ధర్మతేజ బేలెన్స్ ఎమౌంట్‌కి చెక్ ఇస్తూ తన సంసారాన్ని నిలబెట్టినందుకు థాంక్స్ చెప్పాడు.

చెక్ ఎకౌంట్‌ఫర్ చేస్తూ తన సందేహం బైటపెట్టింది రోజా. "భరత్‌మీద ఆపరేట్ చేసింది ఆ మేజిక్ కళ్ళజోడేనా?"

"కాదు. నిజంగా అలాంటి కళ్ళజోడు లేదు" అని చిలిపిగా నవ్వాడు చిదంబరం.

"మరా కళ్ళజోడుకి పవర్ లేకపోతే ధర్మతేజ మీద ఆపరేట్ చేసి ఫలితం రాబట్టారు కదా? హౌ ఇటీజ్ పాజిబుల్?"

"ధర్మతేజను హిప్నొటైజ్ చేయటానికి ట్రయ్ చేసిన మాట నిజమే కానీ అతను బైటకు చెప్పిన విషయాలేవీ నేను బైటపెట్టినవి కావు. నిన్న మనాఫీసులో హిప్నొటైజ్ చేసినప్పుడు నువ్వు ధర్మతేజ గురించి చెప్పిన విషయాల్నే అతనికి చెప్పి నమ్మించాను. భరత్ కూడా హిప్నొటైజ్ కాలేదు. కనుకనే అతను తనకి శకుంతలతో ఏర్పడ్డ కొత్తబంధాన్ని గురించి తెలివిగా ఓ కథ చెప్పి తప్పించుకున్నాడు. అప్పటికే మేజిక్ కళ్ళజోడు మీద నమ్మకం ఏర్పడ్డ ధర్మతేజ ఆ కట్టుకథను మనస్ఫూర్తిగా నమ్మటంతో కథ సుఖాంతమయింది. ఈ మొత్తం వ్యవహారంలో నీకు గతంలో ధర్మతేజతో కాంటాక్ట్ వుండటం నాకు కలిసొచ్చిన పాయింట్. పాపకోసం నేను దానిని తెలివిగా వాడుకున్నాను. అంతే" అన్నాడు చిదంబరం ఇంకో సిగరెట్ వెలిగించుకుంటూ.

☆



## ఆశిన్ ఆరాటం!

అశిన్ తొలి హిందీ చిత్రం 'గజినీ' డిసెంబరులో విడుదలకు ముస్తాబవుతుంటే ఆమెకి మాత్రం భలే టెన్షన్‌గా వుందిట. ఎందుకంటే ఈ చిత్రం జయాపజయాలపై బాలీవుడ్‌లో ఆమె భవిష్యత్తు ఆధారపడివుంటుంది కదా! అయితే తొలిచిత్రం విడుదలకు ముందే ఒకటి రెండు హిందీ సినిమాల్లో అవకాశాలు సంపాదించిన అశిన్ ప్రస్తుతం 'లండన్ డ్రీమ్స్' అనే సినిమాలో సల్మాన్‌తో నటిస్తోంది. ఆమీర్‌ఖాన్, సల్మాన్ ఖాన్‌లతో హిందీ కెరీర్ ఆరంభిస్తున్న అశిన్ షారుఖ్ ఖాన్‌తో నటించేదెప్పుడో!